మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

శాంతి, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించిన గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలలో మహాత్ముడి విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

– నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 2

బూర్గుపల్లిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకద్ర : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

నారాయణపేట రూరల్ : నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

బాలానగర్ మండలం పెద్దరేవల్లిలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలమూరు : నివాళులర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు

మహబూబ్‌నగర్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహ్మదాబాద్ : తాసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

మూసాపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

అడ్డాకుల మండలం పొన్నకల్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మరికల్ : ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న శిక్షణ కలెక్టర్, అధికారులు

మాగనూర్ : హిందూపూర్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

చిన్న చింతకుంటలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మరికల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ధన్వాడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

గాంధీ అడుగు జాడల్లో పయనిద్దాం

మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

• కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సత్యం, అహింస, సిద్ధాంతాలను అనుసరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌డీవో నర్సింహులు, డీపీవో పార్థసారథి, డీపీఆర్వో శ్రీనివాస్, చేనేత, జౌళిశాఖ ఏడీ బాలు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ ఏవో శంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ డిజిటల్ కార్డు..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇచ్చేందుకుగా నూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అర్బన్ వార్డు, గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో డిజిటల్ కార్డ్ ఇంటింటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామం, వార్డుల్లో కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని, ఫొటోను కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, డీపీవో పార్థసారథి, ఆర్డీవో నవీన్ పాల్గొన్నారు.

అహింసా మార్గంలో నడవాలి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, అక్టోబర్ 2 : గ్రామ సీమల అభివృద్ధే ధ్యేయంగా పరితపించిన జాతిపిత మహాత్మాగాంధీజీ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహావిష్కరణ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సమాజంలో శాంతిని పెంచేందుకు ప్రతిఒక్కరూ గాంధీమార్గాన్ని అనుసరించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో మంజూరైన కమ్యూటీ హాల్ నిర్మాణానికి ఎలాంటి ఆటంకం రాకుండా నిధులను మంజూరీ చేయించి అందుబాటులోకి తెస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, అరవింద్‌కుమార్ ఉన్నారు.

ఊట్కూర్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

భూత్పూర్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

• ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు గోవర్ధన్ గౌడ్, నర్సింహులు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం పోతులమడుగులో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడారు. గాంధీజీ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటాం..

భూత్పూర్ పట్టణంలోని చౌరస్తాలో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎల్‌అండ్‌టీ కంపెనీ వారు ఏర్పాటు చేసిన లైట్లు వెలగడం లేదని స్థానికులు చెప్పారని, సంబంధిత కంపెనీ వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

మాగనూర్, అక్టోబర్ 2 : మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంతోపాటు లక్ష్మీనర్సింహ ఫర్టిలైజర్ దుకాణాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలుకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలని, స్టాక్ వివరాలు ప్రచురణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 2 : వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు గురువారం నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడి వాసవి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఆదివారం అమ్మవారికి ప్రత్యేకంగా రూ.6కోట్ల అలంకరణతో మహాలక్ష్మీదేవిగా అలంకరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కోశాధికారి నాగరాజు, చక్రధర్‌గుప్తా, మీడియా కన్వీనర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొత్తకేశవులు జయంతి

నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్ల, అక్టోబర్ 2 : జడ్చర్ల మొట్ట మొదటి ఎమ్మెల్యే, దివంగత కొత్త కేశవులు జయంతిని బుధవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కొత్తకేశవులు విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీతనాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మిశివకుమార్, కొత్తకేశవులు మనుమడు జవహర్‌బాబు, వైస్ చైర్‌పర్సన్ సారిక, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, రంజిత్‌బాబు, కౌన్సిలర్లు సతీష్, చైతన్య, జ్యోతికృష్ణారెడ్డి, పుష్పలత తదితరులు ఉన్నారు.

ఆదర్శమైన జీవితం సాగించాలి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట/ టౌన్, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్‌చైర్మన్ హన్మంతు, కౌన్సిలర్ సలీం, వరలక్ష్మి, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డీఏఆర్) రియాజ్, ఆర్ఐ నర్సింహ, ఎస్సైలు శివశంకర్, సునీత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కౌన్సిలర్ గురులింగప్ప, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ జగదీశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బుల్లెట్ రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి..

నారాయణపేట టౌన్, అక్టోబర్ 2 : గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఉమాపతి, డీపీఆర్‌వో రశీద్, వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల


అన్నాసాగర్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నాసాగర్‌లో బుధవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ స్వరాజ్యం కోసం మహాత్ముడు పాటుపడ్డారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆల శ్రీకాంత్‌రెడ్డి, షాకీర్, సాబేర్, చెన్నయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

మండలంలోని అన్నాసాగర్‌లో ఇటీవల మృతిచెందిన వడ్లె చంద్రన్న కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం కల్పించారు.

బీఆర్ఎస్ నాయకుడికి..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 2 : అడ్డాకులకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, రైతుబంధు మండలాధ్యక్షుడు బొక్కలపల్లి తిరుపతిరెడ్డి మాతృమూర్తి పెంటమ్మ మృతిచెందింది. విషయం తెలిసి బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

హేయమైన చర్య

మహ్మదాబాద్, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భిక్షపతి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని బడుగు, బలహీన వర్గాలకు మద్దతు తెలిపి వస్తున్న కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

మార్పులు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 2 : జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి బుధవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ పాస్ వెబ్‌సైట్‌లో మార్పులు చేశారని, దరఖాస్తుదారు పేరు ఎస్ఎస్‌సీ మెమోలో, ఆధార్ కార్డులో ఒకే విధంగా ఉండాలన్నారు. అదే విధంగా దరఖాస్తుకు అవసరమైన అన్ని డ్రువపత్రాలతోపాటు విద్యార్థి కుటుంబ ఆదాయం రూ.2.50 లక్షలకు మించకుండా ఉండాలన్నారు. ఈ పాస్‌లో 12అంకెల తాత్కాలిక ఈ పాస్ ఐడీ ఇవ్వబడుతుందని, ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు దరఖాస్తుల ప్రింట్ తీసుకొని సమర్పించాలని సూచించారు.

బడుగుల సమస్యలపై పోరాడుతాం

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 2 : దళితుల అభ్యున్నతి కోసమే కేవీపీఎస్ ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలో కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా రవినాయక్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 2 : ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేసేందుకుగానూ ఆ యా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకునేందు ఉ మ్మ డి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకాధికారిగా ఐఏఎస్ రవినాయక్‌ను నియమించింది. సంక్షేమ పథకాల అమలులో ఏర్పడే అవాంతరాలను అధిగమించేలా సమన్వ యం చేసుకుంటూ వేగవంత మైన పురోగతి సాధించేలా చర్యలు చేపట్టనున్నారు. కాగా, రవినాయక్ గతంలో మ హబూబ్‌నగర్ కలెక్టర్‌గా పనిచేశారు.

డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

• మొదటిరోజు 114 మంది ఎస్టీజీ అభ్యర్థుల హాజరు

• నేడు స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు..

నారాయణపేటలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన డీఎస్సీ అభ్యర్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 2 : డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభచాటి 1:3కి ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ నెల 1వ తేదీ నుంచే పరిశీలనకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసినా.. ప్రక్రియ ముందుకు సాగలేదు. రాష్ట్ర విద్యాశాఖ నుంచి జిల్లాకు అభ్యర్థుల జాబితా చేరకపోవంతో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు, పరిశీలన బృందాలు పడిగాపులు కాయాల్సి వచ్చింది. మరోవైపు కొందరు అభ్యర్థులు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వచ్చి వెనుదిరిగారు. ఎట్టకేలకు బుధవారం ఉదయం జాబితా రావడంతో అధికారులు ఆఘమేఘాల మీద మహబూబ్‌నగర్ డైట్ కళాశాలలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభించారు. డీఈవో రవీందర్ పర్యవేక్షణలో 12 కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లాలో 243 ఉపాధ్యాయ పోస్టులకు 1:3 నిష్పత్తిలో 729 మందిని మెరిట్, రోస్టర్ ప్రాతిపాదికన ఎంపిక చేశారు. ఈ క్రమంలో బుధవారం ఎస్జీటీ తెలుగు, ఉర్దూ మీడియానికి సంబంధించిన 114 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గురువారం ఎస్ఏ (తెలుగు, హిందీ, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, సోషల్, ఫిజికల్ ఎడ్యుకేషన్) అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని డీఈవో తెలిపారు. కార్యక్రమంలో సీఎంవో బైకని బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ శంభుప్రసాద్, అబ్దుల్‌హక్, జీహెచ్ఎంలు, సీనియర్, జూనియర్ సహాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

నారాయణపేట రూరల్, అక్టోబర్ 2 :ఎస్సీ బాలుర హాస్టల్‌లో బుధవారం డీఎస్సీలో మెరిట్ మార్కులు సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను పరిశీలించారు. అయితే 1:3 చొప్పున అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలన జాబితా విడుదల చేశామని, వేరిఫికేషన్ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసినట్లు డీఈవో అబ్దుల్‌గని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, VALLAPUREDDY LAXMAMMA, R/o. 20-52/6, Teachers Colony, Achampet, Nagarkurnool, TS-509 375. I Changed My Name as VALLAPUREDDY LAXMI, W/o. Vallapureddy Venkat Reddy.
NT-338857

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748